www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 87 | హైదరాబాద్ | ఆదివారం | 15-06-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## కాళేశ్వరం కమిషన్ ఎదుట కాకమ్మ కథలు చెప్పారు

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**
జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట విచారణకు ఇటీవల హాజరైన వ్యక్తులు.. క్యాబినెట్ నిర్ణయం మేరకే అంతా జరిగిందని చెప్పారని భాజపా నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. తప్పించుకోవడానికే ఇలా కాకమ్మ కథలు చెప్పారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బహిరంగ విచారణ వద్దని అనడంలోనే అసలు ఉద్దేశం తెలుస్తోందన్నారు. బండారం బయటపడుతుందని అలా అడిగారని చెప్పారు. అప్పటి సీఎం కేసీఆర్ తప్పులు జరుగుతున్నా సరిచేయలేదని దుయ్యబట్టారు.

"కాళేశ్వరం బ్యారేజీలు కుంగిన మాట వాస్తవం కాదా? తమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్ట్ లొకేషన్‌ను రాజకీయ కారణాలతోనే మార్చారు. అంచనాలు పెంచడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమాధానాలు రాబట్టాలి. గత ప్రభుత్వ అవినీతిని బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదు. షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం" అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు



# బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్ రావు తీవ్ర విమర్శ-

- బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుందని హరీశ్ రావు ఆందోళన
- బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ముందుకెళుతుంటే
- తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుందని విమర్శ
- రాష్ట్ర ప్రయోజనాల కంటే కేసులపైనే ప్రభుత్వానికి ధ్యాస అని ఆరోపణ
- నిధులు, నదుల విషయంలో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని వ్యాఖ్య




## కేసీఆర్‌తో మాట్లాడానో.. లేదన్నది ఇప్పుడు అనవసరం

### ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఏం జరిగిందో వివరించిన కవిత




## "సిందూర్" తర్వాత తొలి విదేశీ పర్యటన..

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- కెనడా, సైప్రస్, క్రొయేషియాలో వెళ్లనున్న మోడీ.
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి




## కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాదు..

ఇకపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేయొద్దు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు




# గోదావరి-బనకచర్ల వివాదం

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్ ఆరోపణలను ఖండించిన మంత్రి ఉత్తమ్
- ప్రాజెక్టుపై కేంద్రానికి జనవరి 22నే లేఖ రాశామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణ నీటి హక్కులకు బీఆర్ఎస్సే నష్టం చేసిందని ఆరోపణ
- కృష్ణా జలాల్లో వాటా 299 టీఎంసీలకు పరిమితం చేసింది బీఆర్ఎస్సేనని విమర్శ
- జగన్, కేసీఆర్ అవగాహనతోనే ఏపీకి తెలంగాణ నీళ్లు అందాయని వ్యాఖ్య







## రేపు రైతులతో రేవంత్‌రెడ్డి ముఖాముఖి..

రైతులతో సంభాషణ... కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు




## మా రేవంత్‌ను అంటావా?

అవినీతిపై విచారణ చేయడం తప్పా?

ప్రభుత్వ విప్ వార్నింగ్

కేటీఆర్‌పై విరుచుకుపడ్డ ఎంపీ చామల..!

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం

- పదేళ్ల తర్వాత ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం: మంత్రి పొన్నం
- రూ. 5 లక్షల ప్రభుత్వ సాయం.. అవసరమైతే మహిళా సంఘాల నుంచి అదనంగా లక్ష రుణం
- 400 నుంచి 600 చదరపు అడుగుల్లో ఇల్లు కట్టుకోవాలన్న మంత్రి




## హైదరాబాద్ పబ్‌లలో డ్రగ్స్ కలకలం..

- గచ్చిబౌలి, మాదాపూర్ పబ్‌లపై పోలీసుల ఆకస్మిక దాడులు
- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లు
- క్లబ్ రఫ్‌లో డ్రగ్స్ పరీక్షలు, నలుగురికి పాజిటివ్
- గంజాయి తీసుకున్నవారిలో డీజే ప్లేయర్
- అందరినీ అదుపులోకి తీసుకుని ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం

- పదేళ్ల తర్వాత ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం: మంత్రి పొన్నం
- రూ. 5 లక్షల ప్రభుత్వ సాయం.. అవసరమైతే మహిళా సంఘాల నుంచి అదనంగా లక్ష రుణం
- 400 నుంచి 600 చదరపు అడుగుల్లో ఇల్లు కట్టుకోవాలన్న మంత్రి



**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త తెలిపారు. ఈ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వివరిస్తూ ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. "ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం 8 ట్రాక్టర్ల ఇసుకను ఉచితంగా అందించడంతో పాటు విడతల వారీగా రూ. 5 లక్షలు అందజేస్తున్నాం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఉండాలని ఆయన సూచించారు.

లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణం ఇప్పించే ఏర్పాటు కూడా ప్రభుత్వం చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. "పది సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత, ఇప్పుడు ప్రజా పాలన ప్రభుత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయి. ఎలాంటి ఆటంకాలు లేకుండా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి" అని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులందరికీ ఆయన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు

- బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుందని హరీశ్ రావు ఆందోళన
- బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ ముందుకెళుతుంటే తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుందని విమర్శ
- రాష్ట్ర ప్రయోజనాల కంటే కేసులపైనే ప్రభుత్వానికి ధ్యాస అని ఆరోపణ
- నిధులు, నదుల విషయంలో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని వ్యాఖ్య





**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

కృష్ణా నదీ జలాలను అక్రమంగా తరలించుకుపోవడానికి పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగపడిందో, అదే విధంగా గోదావరి జలాలను తరలించుకోవడానికి బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో గోదావరిబనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు కీలక విషయాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి, నీటి పారుదల శాఖ మంత్రి ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణ పనులను చురుగ్గా చేపడుతుంటే, మన ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది" అని హరీశ్ రావు విమర్శించారు. ఈ నెలాఖరు నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంకా నిద్రలోనే ఉందని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేవలం ఉత్తుత్తి మాటలతో కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కీలక అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడానికి కూడా ముందుకు రావడం లేదని, కేటీఆర్‌పై ఎలా కేసులు పెట్టాలనే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో లేదని ఆయన అన్నారు.

**కేంద్రం తీరుపై విమర్శలు**

కేంద్ర ప్రభుత్వ వైఖరిని కూడా హరీశ్ రావు తప్పుపట్టారు. "గత రెండు కేంద్ర బడ్జెట్లను పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్‌కు నిధుల వరద పారుతుంటే, తెలంగాణకు మాత్రం గుండు సున్నా దక్కింది. నిధులు ఆంధ్రాకే, నదులు ఆంధ్రాకే అన్నట్లుగా ఢిల్లీ పాలకుల తీరు ఉంది" అని ఆయన అన్నారు.


నిధుల కేటాయింపుల్లో, నదీ జలాల పంపకాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, 8 మంది బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని, రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు కూడా స్పందించడం లేదని విమర్శించారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చి మరీ సహకరిస్తోందని, తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2 టీఎంసీల బాబ్లీ నీటి కోసం 2008లో చంద్రబాబు పోరాటం చేశారని గుర్తు చేస్తూ, ఇప్పుడు ఏకంగా 200 టీఎంసీల నీటితో ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే తెలంగాణ ప్రభుత్వం ఎంతటి పోరాటం చేయాలో ఆలోచించాలని హరీశ్ రావు అన్నారు. తమకు రాజకీయాల కంటే రాష్ట్ర భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.

"ఇప్పటికైనా కళ్లు తెరవండి. ఇంకా ఎక్కువ నష్టం జరగక ముందే గోదావరి బనకచర్లను అడ్డుకోండి. రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ఏ పోరాటానికైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుంది. మీరు ముందుకు రాకపోతే, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీనే పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాదు..

- ఇకపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేయొద్దు
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

కాళేశ్వరం ప్రాజెకట్‌పై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికిరాదని.. ఆ ప్రాజెకట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా పర్యటనలో కూనంనేని ఈ వ్యాఖ్యలు చేశారు. జనాల సొమ్మును ఇకపై కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేయొద్దని కోరారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం.. కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు నోరు మూసుకున్నారని వ్యాఖ్యానించారు. అన్నీ తానే అన్నట్టుగా వ్యవహరించిన కేసీఆర్.. ఇప్పుడేమో తనకు సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం నిర్మించాక.. ఒక్క చుక్కనీరు అదనంగా ఇవ్వలేదన్నారు. పంటలకు వస్తున్న నీళ్లు... ఎల్లంపల్లి నీళ్లే అన్నారు. 140 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ కట్టాలని సీపీఐ డిమాండ్ చేసిందని గుర్తుచేశారు. కానీ మహారాష్ట్ర పర్మిషన్ ఇవ్వలేదని హరీశ్‌రావు అంటున్నారన్నారు.

కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని ధ్వజమెత్తారు. పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణం అన్నారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందన్నారు. కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని కుట్ర చేస్తున్నారని తెలిపారు. నెలకు 8 రూపాయల ఆదాయం ఉంటే ధనికుడవుతారా? ఇదొక దగా అన్నారు. నెలకు రూ.20వేల ఆదాయం ఉన్న కూడా పేదవారిగానే పరిగణించాలని కోరారు. అమెరికా చెప్పు చేతల్లోనే నరేంద్ర మోడీ పని చేస్తున్నారని ఆరోపించారు. ఇజ్రాయెల్ఇరాన్ యుద్ధంలో మోడీ ఇజ్రాయెల్‌కు సపోర్ట్ చేస్తున్నారన్నారు. భారతదేశ విదేశాంగ విధానం మారాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో పెద్దలకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు. చిన్నవాళ్లకు బిల్లులు చెల్లించడం లేదన్న వాదన ఉందని తెలిపారు. చిన్నవాళ్లకు బిల్లులు చెల్లించి వాళ్లను కాపాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బిల్లులు రాక చిన్నవాళ్లు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# కేసీఆర్‌తో మాట్లాడానో.. లేదన్నది ఇప్పుడు అనవసరం

**ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఏం జరిగిందో వివరించిన కవిత**



**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

ఎర్రవల్లి ఫాంహౌస్‌లో తన తండ్రి కేసీఆర్‌తో మాట్లాడానో.. లేదన్నది ఇప్పుడు అవసరం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. కవిత మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఇటీవల ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసేందుకు కవిత వెళ్లింది. కవితను పలకరించకుండానే కేసీఆర్ బయటకు వెళ్లిపోయారంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఇదే అంశంపై కవిత నోరు విప్పారు. ఫాంహౌస్‌కు వెళ్లినప్పుడు మా నాన్నతో మాట్లాడానో లేదో అనేది ఇప్పుడు అనవసరమైన మేటర్ అంటూ కొట్టిపారేశారు. ఇక కేటీఆర్ విచారణకు వెళ్తున్నప్పుడు వెళ్లాలో.. వద్దో అనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. అయినా విచారణ సమయంలో ఎవరినీ రానీయకుండా దూరంగానే అడ్డుకుంటున్నారు కదా? అని వ్యాఖ్యానించారు. ఇక కేసీఆర్ నార్మల్ చెకప్ కోసమే ఆస్పత్రికి వెళ్లారన్నారు. బోన్‌కు ఇంజక్షన్ వేయించుకుంటున్నారని.. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న ట్రీట్‌మెంట్ ఇప్పుడు జరుగుతోందని కవిత వెల్లడించారు.

సీఎం రేవంత్‌రెడ్డి.. మోడీని కలిసి 26 అంశాలై వినతిపత్రం ఇచ్చారని.. కానీ అందులో బీసీ బిల్లు లేదన్నారు. బీసీ బిల్లు అమలు కావాలనే చిత్తశుద్ధి రేవంత్‌రెడ్డికి లేదని ఆరోపించారు. బీసీ బిల్లు అమలు కోసం గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈనెల 17న జాగృతి ఆధ్వర్యంలో మెదక్‌లో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినట్లు చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇస్తామని కాంగ్రెస్ చెప్పడం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్రంలో పాఠ్య పుస్తకాలను మార్చారని.. పుస్తకాలపై కొమురం భీమ్ బొమ్మను తీసివేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఉద్యోగి అని ఆయనే చెప్పారని... ఆయనకు వాళ్ల ముఖ్య నేతలే అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదన్నారు. వేరే వాళ్ల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు.

# హైదరాబాద్ పబ్‌లలో డ్రగ్స్ కలకలం..

- గచ్చిబౌలి, మాదాపూర్ పబ్‌లపై పోలీసుల ఆకస్మిక దాడులు
- నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న క్లబ్ రౌగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లు
- క్లబ్ రఫ్‌లో డ్రగ్స్ పరీక్షలు, నలుగురికి పాజిటివ్
- గంజాయి తీసుకున్నవారిలో డీజే ప్లేయర్
- అందరినీ అదుపులోకి తీసుకుని ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు

**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్‌లోని ప్రముఖ పబ్‌లలో మాదక ద్రవ్యాల వినియోగంపై సైబరాబాద్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ) ఉక్కుపాదం మోపింది. నిన్న రాత్రి గచ్చిబౌలి, మాదాపూర్ ప్రాంతాల్లోని పలు పబ్‌లపై ఆకస్మిక దాడులు నిర్వహించి, గంజాయి సేవించిన నలుగురు యువకులను అదుపులోకి తీసుకుంది. వీరిలో ఒక డీజే ప్లేయర్ కూడా ఉండటం గమనార్హం.


నగరంలోని పబ్‌లలో డ్రగ్స్ వినియోగం జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు శుక్రవారం రాత్రి దాడులు చేపట్టారు. ముఖ్యంగా గచ్చిబౌలిలోని ఎస్ఎల్ఎస్ టెర్మినల్ మాల్‌లో ఉన్న క్లబ్ రౌగ్ పబ్‌తో పాటు ఫ్రాట్ హౌస్ పబ్‌లు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

ఈ దాడుల్లో భాగంగా క్లబ్ రఫ్ పబ్‌లో ఉన్న కొందరు యువకులకు పోలీసులు అక్కడికక్కడే డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో నలుగురు యువకులు గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. పట్టుబడిన వారిలో డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో డ్రగ్స్ తీసుకున్నట్లు తేలిన నలుగురినీ పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (NDPS) యాక్ట్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన వారికి డ్రగ్స్ ఎలా సరఫరా అయ్యాయి, ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

నగరంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. పబ్‌లు, బార్ల యాజమాన్యాలు తమ ప్రాంగణాలను డ్రగ్‌ఫ్రీ జోన్‌లుగా ప్రకటించాలని, మైనర్లకు మద్యం అమ్మకుండా, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని హెచ్చరించారు.

హైదరాబాద్‌లోని నైట్‌లైఫ్ హాట్‌స్పాట్‌లలో డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎస్ఓటీ బృందాలు నిరంతరం నిఘా ఉంచుతాయని, అనుమానిత కార్యకలాపాల గురించి ప్రజలు నిర్భయంగా సమాచారం అందించాలని అధికారులు కోరారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**భీంగల్,జూన్ 14(సిద్దిపేట పవర్):** భీంగల్ పట్టణంలోని అంగడి బజార్ లో శనివారం రోజు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని కాంగ్రెస్ భీంగల్ పట్టణ అధ్యక్షుడు జె జె. నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ చొరవతో లబ్ధిదారులకు 20 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, పట్టణ ప్రజలు చాలా సంతోషకరంగా ఈ చెక్కులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పర్స అనంతరావు, సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి, సీనియర్ నాయకులు సాదుల్లా, దావూద్, అంజూమ్, తోట సతీష్, వాక మహేష్, శ్రీను, రెహమాన్, సాయిబాబా, కిరణ్, ఇక్రమ్, రాము, పత్రి రాజేందర్, సిహెచ్ రాజన్న, మొండి దినేష్ తదితులు పాల్గొన్నారు.




# రేపు రైతులతో రేవంత్‌రెడ్డి ముఖాముఖి..

**రైతులతో సంభాషణ...**
**కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు**



**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 16న వ్యవసాయ యూనివర్సిటీలో 'రైతు నేస్తం' కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికారులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతు నేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించనున్నారు.

రైతు నేస్తం కేంద్రాల్లోంచి అన్నదాతలతో రేవంత్‌రెడ్డి ముచ్చటించనున్నారు. ప్రతి ప్రాంతం నుంచి కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎస్.. కలెక్టర్లకు ఆదేశించారు. దీంతో కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈ ఏడాది దేశంలోకి ముందుగానే రుతుపవనాలు ప్రవేశించాయి. ప్రస్తుతం తెలంగాణలో ఆయా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంటలకు సంబంధించి రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. ఏఏ పంటలు వేయాలి.. ఎలాంటి ఎరువులు వాడాలి? తదితర అంశాలపై ముచ్చటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# మా రేవంత్‌ను అంటావా?

- అవినీతిపై విచారణ చేయడం తప్పా?
- ప్రభుత్వ విప్ వార్నింగ్
- కేటీఆర్‌పై విరుచుకుపడ్డ ఎంపీ చామల..!

**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'ట్విటర్ టిల్లు కేటీఆర్ కు ఇంగ్లీష్ ఫుల్.. సబ్జెక్ట్ నిల్' అని ఘాటు విమర్శలు చేశారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో నోటీసులు ఇవ్వడంతో కేటీఆర్ ఫ్రస్టేషన్ కు లోనయ్యారని విమర్శించారు. అందుకే లై డిటెక్టర్ అసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఛాలెంజ్ విసిరారని విమర్శించారు. డ్రగ్స్ కేసులో టెస్ట్ చేసుకోమని రేవంత్ రెడ్డి ఆరోజు ఛాలెంజ్ విసిరితే.. కేటీఆర్ ఎందుకు వెనక్కి పోయారని ప్రశ్నించారు. లై డిటెక్టర్లు పెట్టుకునే కాడికి ఇక కోర్టులు ఎందుకని ప్రశ్నించారు.

**అవినీతిపై విచారణ చేయడం తప్పా?**

ఫార్ములా ఈ కారు రేసులో పాలనా అనుమతులు లేకుండా రూ.44 కోట్లు ఎలా తరలించారని ఏసీబీ ప్రశ్నిస్తోందని ఎంపీ చామల అన్నారు. అవినీతిపై ఏజెన్సీలు విచారణ చేయడం తప్పా? అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ది వెండెట్టా పాలిటిక్స్ అని కేటీఆర్ అంటున్నారని.. హస్తం పార్టీది ప్రజా పాలన అని ఎంపీ స్పష్టం చేశారు. మొన్న తన తండ్రి చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత (Kavitha).. ఇవాళ వర్కింగ్ ప్రెసిడెంట్ కు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. ఇదంతా డ్రామా కంపెనీ అని అర్థమైపోయిందని చెప్పారు. దేవాలయం లాంటి అసెంబ్లీకి ప్రతిపక్ష నాయకుడిగా రావాలనే ఆలోచన కేసీఆర్ కు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.

**ప్రభుత్వ విప్ వార్నింగ్**


బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏసీబీ (ACB) తాజా నోటీసుల నేపథ్యంలో విచారణకు వెళ్తానని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూనే బడాయి కబుర్లు చెపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని కేటీఆర్ సవాల్ విసరడాన్ని ప్రభుత్వ విప్ తీవ్రంగా తప్పుబట్టారు. ముందు మీ తండ్రి, సోదరికి నార్కో టెస్ట్ చేయించాలని అన్నారు. లిక్కర్ స్కామ్ లో కవితకు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేటీఆర్ కు నార్కో టెస్ట్ చేయాలని ఆది శ్రీనివాస్ అన్నారు. కేటీఆర్ తన మాటలు ఆపకపోతే కాంగ్రెస్ శ్రేణులు ఇక సహించరని హెచ్చరించారు.

**సీఎంకు కేటీఆర్ సవాల్!**

సోమవారం విచారణకు హాజరు కావాలంటూ ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా రేవంత్ రెడ్డి? అంటూ సవాలు విసిరారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా సూటిగా ప్రశ్నిస్తున్నట్లు సోషల్ మీడియాలో పేర్కొన్నారు. పదేండ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉందన్నారు. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో, ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని సవాల్ విసిరారు.







# గోదావరి-బనకచర్ల వివాదం

- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్ ఆరోపణలను ఖండించిన మంత్రి ఉత్తమ్
- ప్రాజెక్టుపై కేంద్రానికి జనవరి 22నే లేఖ రాశామన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- తెలంగాణ నీటి హక్కులకు బీఆర్ఎస్సే నష్టం చేసిందని ఆరోపణ
- కృష్ణా జలాల్లో వాటా 299 టీఎంసీలకు పరిమితం చేసింది బీఆర్ఎస్సేనని విమర్శ
- జగన్, కేసీఆర్ అవగాహనతోనే ఏపీకి తెలంగాణ నీళ్లు అందాయని వ్యాఖ్య

**హైదరాబాద్ జూన్ 14(సిద్దిపేట పవర్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని భావిస్తున్న గోదావరిబనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన విమర్శలను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఖండించారు. హరీశ్ రావు వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన కొట్టిపారేశారు.



ఈ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పూర్తి నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. "గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై మా అభ్యంతరాలను వివరిస్తూ ఈ ఏడాది జనవరి 22వ తేదీనే కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి స్వయంగా లేఖ రాశాను. ఈ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మౌనం వహించలేదు, చట్టపరంగానే మా పోరాటాన్ని కొనసాగిస్తున్నాం" అని ఆయన వివరించారు.

తెలంగాణ నదీ జలాల హక్కులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే తీవ్ర నష్టం కలిగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. "కృష్ణా నదిలో తెలంగాణ వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేసి రాష్ట్రానికి అన్యాయం చేసింది బీఆర్ఎస్ కాదా? వారి హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి ఏపీకి నీటిని తరలించారు. అప్పుడు రాయలసీమ ఎత్తిపోతల పథకంపై అపెక్స్ కౌన్సిల్‌ను ఎందుకు సంప్రదించలేదు?" అని ఆయన ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ రోజూ మూడు టీఎంసీల నీటిని తరలిస్తుంటే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. "జగన్, కేసీఆర్ మధ్య ఉన్న అవగాహనతోనే తెలంగాణకు రావాల్సిన నీటిని ఏపీకి దోచిపెట్టారు" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెద్దాం

- ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దాం
- డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వివేక్ కు ఘన స్వాగతం

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్వ వైభవం తేద్దామని ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పాటు ఇన్చార్జి మంత్రిగా వివేక్ తొలిసారి గజ్వేల్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా రిమ్మనగూడ శివారులోని యస్ ఫోర్ రెస్టారెంట్ వద్ద డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డిలను పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న చారిత్రాత్మక పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పార్టీ శ్రేణులు, నాయకులు సమిష్టికృషితో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల చీకటి ఒప్పందాలను బహిర్గతం చేద్దామని, అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో బలంగా ఉన్న ఆ పార్టీలను ఎదుర్కొనేందుకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, భూభారతి, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేద వర్గాలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్, తెల్ల రేషన్ కార్డుల మంజూరి, ఖాళీ పోస్టుల భర్తీ తదితర అమలుతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని, వారికి స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల భర్తీలో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో పర్యటించి పార్టీ శ్రేణుల కష్టసుఖాలను తెలుసుకోవడంతో పాటు కాంగ్రెస్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, గజ్వేల్, కొండపాక, వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, మాజీ ఎంపీపీలు నిమ్మ రంగారెడ్డి, సయ్యద్ సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవీందర్ గుప్త, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, లింగారావు, కనకయ్య గౌడ్, నేతలు సుఖేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గణేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, జంగం రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# "సిందూర్" తర్వాత తొలి విదేశీ పర్యటన..

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి

**న్యూఢిల్లీ జూన్ 01(సిద్దిపేట పవర్):**

దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

**సైప్రస్ పర్యటన**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

**కెనడాలో జీ-7 సదస్సు**

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన



ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**చారిత్రక క్రొయేషియా పర్యటన**

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్‌క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రపంచ యువతకు ఆదర్శప్రాయుడు అగ్రరాజ్య అమెరికా ను ఎదిరించిన దిశాలీ విప్లవ సేనాని కామ్రేడ్ చేగువేరా.

- చేగువేరా స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం..
- అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల కార్యదర్శి ఎస్కే యాసిన్

**చేర్యాల, జూన్ 14 (సిద్దిపేట పవర్)** ప్రపంచ విప్లవకారుడు ప్రపంచ యువతకు ఆదర్శప్రాయుడు అగ్రరాజ్య క్యూబన్ విముక్తి పోరాట యోధుడు గెరిల్లా పోరాట నిర్మాణకర్త కామ్రేడ్ చేగువేరా అని అన్నారు చేగువేరా జయంతి పురస్కరించుకొని చేర్యాల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు చేగువేరా స్ఫూర్తితో స్ఫూర్తితో విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ ఉద్యమిస్తుందని అన్నారు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి ఎస్.కె యాసిన్ మాట్లాడుతూ ప్రపంచ యువతకు ఆదర్శప్రాయుడు క్యూబన్ విముక్తి పోరాట యోధుడు పెట్టుబడుదారి సామ్రాజ్యవాద కాంక్ష కలిగిన అమెరికా దురాగతాలను ఎండగట్టి క్యూబా దేశాన్ని విముక్తి మార్గం వైపు గేరిల్ల పోరాటాన్ని నిర్మాణం చేసి ఆ దేశ ప్రజలను అగ్రరాజ్యంపై విప్లవ పోరాటానికి సన్నద్ధం చేసిన డాక్టర్ కామ్రేడ్ చేగువేరా అని అన్నారు ఆయన స్ఫూర్తితో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు ఎంతోమంది చేగువేరాలాగా జీవించాలని ఆయన ఆచరించిన సిద్ధాంతాలను వెంటపట్టుకుని సమాజంలో అసమానతలను దోపిడీని ఎదిరించి ఉద్యమాలు నడపాలని పిలుపునిచ్చారు ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు దోపిడీ లేని సమాజం నిర్మాణం కోసం పోనుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చేర్యాల మండల టిఆర్ఎస్ నాయకులు మంగోలు తేజ, ఎర్ర మైస గల్ల లోకేష్ తదితరులు పాల్గొన్నారు



# కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిది.

**మల్కాజ్ గిరి కి బదిలీపై వెళ్తున్న ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ..**

**సిద్దిపేట పవర్:**

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముఖ్య భూమికను పోషిస్తూ, జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ మను చౌదరి పాత్ర మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరి కృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట నుండి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కు బదిలీ పై వెళ్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరిని ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను కలెక్టర్ అందరికీ చేరువయ్యేలా గ్రామస్థాయి నుండి ఎప్పటికప్పుడు అధికారులను అలర్ట్ చేస్తూ విధులు నిర్వహించాలని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు బొమ్మల యాదగిరి, రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీ కార్యదర్శి షాబుద్దీన్, మేరుగు రాజు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్,అతిఫ్,కవిత,సన, రజని, తదితరులు పాల్గొన్నారు..



# అవయవ దానం ప్రాణదానంతో సమానం

**చిన్నకోడూర్, జూన్ 14(సిద్దిపేట పవర్):**


అవయవ దానం ప్రాణదానంతో సమానమని మండల పరిధి చంద్లాపూర్ ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు అన్నారు. పట్టు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ళ ఐలయ్య కుమారుడు వెంకటేష్ ఇటీవల బ్రెయిన్ డేడ్ తో మరణించగా అతని అవయవాలు దానం చేసిన సందర్భంగా శనివారం రాత్రి గ్రామంలో ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూమరణంలోనూ..అవయవదానం చేసి ఇతరులకు ప్రాణం పోశాడని కొనియాడారు.



# రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని సన్మానించిన డిబిఎఫ్ నేతలు

**సిద్దిపేట, జూన్ 24(సిద్దిపేట పవర్):** రాష్ట్ర గనుల,ఉపాధి, కార్మిక శాఖ ,ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్ చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఘనంగాసన్మానించారు.శనివారంనాడు తన నియోజకవర్గం చెన్నూరు కు వెళ్ళుతున్న మంత్రి వివేక్ వెంకట స్వామి సిద్దిపేట రంగధాంపల్లి అమరుల స్థూపానికి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా డిబిఎఫ్ నేత శంకర్ మంత్రి వివేక్ వెంకటస్వామిని శాలువతో సన్మానం చేసి శుభకాంక్షలు తెలిపారు. అసంఘటితరంగ కార్మికుల,దళితులహక్కులు,చట్టాలు సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలని డిపిఎఫ్ నేతలు శంకర్ కోరారు. గృహ కార్మికుల సంక్షేమానికి చట్టం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి బిఎఫ్, రాష్ట్ర కార్యదర్శి మెట్ల.శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు .శంకర్, జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు

- సామూహిక వాసవి పారాయణం కుంకుమార్చన
- గోమాతకు ప్రత్యేక పూజలు

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:** గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయం 37 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా సుప్రభాత సేవ అమ్మవారికి పంచామృత అభిషేకాలు గోమాతకు పూజలు అనంతరం అమ్మవారికి 54 లీటర్ల పాలతో అభిషేకం అనంతరం సామూహిక వాసవి పారాయణం కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదమంద చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయం గజ్వేల్ పట్టణంలో నిర్మించి 37 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వాసవి మాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మ కరుణాకటాక్షాలు ఉంటాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు శంకర్ పంతులు,ఆర్యవైశ్య నాయకులు అత్తెల్లి లక్ష్మయ్య, ఎర్రం శ్రీనివాస్, భద్రయ్య, నేతి శ్రీనివాస్, ఎన్ సీ సంతోష్, ఉప్పల కృష్ణమూర్తి, గంగిశెట్టి వెంకటేశం,మరియాల శ్రీనివాస్ గంగా రమేష్, సిరిపురం సత్యనారాయణ, సిద్ది నవీన్,కైలాస ప్రశాంత్ ఉమేష్, శ్రీహరి, ఉప్పల చంద్ర శేఖర్, గందే సంతోష్, వాసవి క్లబ్,సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేదలకు సహాయం చేయడం లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యాధర్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన బాలకిషన్ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేదకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యాధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వంతుగా పేదవారికి సహాయం చేస్తూ గ్రామ ప్రజల అవసరాలు తీర్చడమే నా లక్ష్యం అన్నారు. నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఉన్నా సంతోషం సంతృప్తి మరెక్కడా ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి అశోక్ చందు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికే నామినేటెడ్ పోస్టులు....

- **సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన దరిపల్లి చంద్రం**
- **త్వరలోనే నామినేటెడ్లు పూర్తి చేస్తామని హామీనిచ్చిన ముఖ్యమంత్రి**



**సిద్ధిపేట పవర్;** కష్టపడ్డ వారికే నామినేటెడ్ పోస్టులు వరిస్తాయి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపినట్లు పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దరిపలి చంద్రం మాట్లాడుతూ త్వరలోనే సిద్ధిపేటలో నామినేట్ పదవులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లా వెళ్లాలని సూచించినట్లు చెప్పారు. నాయకులు కార్యకర్తలు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని అన్నారు.



## మంత్రి వివేక్ కి సిద్ధిపేటలో ఘనస్వాగతం.

సిద్దిపేట పట్టణం రంగాధం పల్లి చౌరస్తా వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులై మొదటి సారి సిద్దిపేట కి విచ్చేసిన కార్మిక శాఖా మంత్రివర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామికి స్థానిక రంగదంపల్లి అమర వీరుల స్థూపం వద్ద నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే, కార్యకర్తల కష్టాల్లో అనునిత్యం తోడు ఉండే నాయకుడు, దళిత జాతికి వన్నె తెచ్చిన వివేక్ అన్న లాంటి నాయకున్ని జిల్లా ఇంచార్జీ మంత్రి గా నియమించిన ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలు.







**సిద్దిపేట పవర్:**

ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమాలను జిల్లాలోని ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కే. హైమావతి తెలిపారు. శనివారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆమె ఉదయం కలెక్టరేట్ కు రాగా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగర్వాల్, అబ్దుల్ హమీద్ లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలే తన ప్రాధాన్యత కార్యక్రమాలని వాటిని జిల్లా ప్రజలకు సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మినీ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు జిల్లా ప్రజలకు అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని సూచించారు. తదనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలవగా బదిలీపై వెళ్లిన జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి నూతన జిల్లా కలెక్టర్ హైమావతికి పులబోకే అందించారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటేశ్ స్వామి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 14**

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్ P.A.C.S వైస్ ఛైర్మెన్ కాల్వ నరేష్ కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగర దేవి దుబ్బాక మున్సిపల్ 14 అవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తునికి సురేష్ శ్రీరామ్ నరేందర్ జిల్లా కిసాన్ నాయకులు మల్లు రామచంద్ర రెడ్డి యువజన విభాగం దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల భరత్ 20వ వార్డ్ మున్సిపల్ ఇంచార్జ్ ఐరన్ సాయి గౌడ్ పాల్గొన్నారు





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేసిన బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 14**

దుబ్బాక మునిసిపల్ చెల్లాపూర్ రెండవ వార్డు లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రెండవ వార్డు *మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి కృషితోనేడు దాసరి మౌనిక దేవరాజ్ కుమారునికి మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని బాధిత కుటుంబ ఇంటి వద్ద అంజేసిన నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి, చెరుకు దేవరాజు, మద్దికుంట నర్సింలు, ఆడెపు శ్రీకాంత్, చిన్ను తదితరులు పాల్గొన్నారు

## చామల సహకారంతో కిరణ్ సాయం

**పది లక్షల చెక్కును అందచేయబోతున్న నాగపురి కిరణ్**

**మద్దూరు, జూన్ 14 (సిద్దిపేట పవర్)**



దివి14062025 ఆదివారం నాడు ఉదయం 10:00 గంటలకు జనగామ నియోజకవర్గంలోని మండలాలకు చెందిన వాస్తవ్యులకు వివిధ రోగాలతో, సమస్యలతో బాధపడుతూ.. చికిత్స పొంది, ఆపరేషన్లు చేయించుకున్న బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ .రేవంత్ రెడ్డి మంత్రి శ్రీ. పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు మన భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్చామల కిరణ్ కుమార్ రెడ్డ సహకారంతో.. జనగామ నియోజకవర్గ ప్రజలకు సీఎం రిలిప్ ఫండ్ (CMRF) చెక్కులు దాదాపు 10,14,500/ (పది లక్షల పద్నాలుగు వేల ఐదువందల రూపాయల) చెక్కులను అందజేసే కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ .. మద్దూరు మండల కేంద్రానికి విచేస్తున్నారు. కావున చెక్కులు అందుకునే కుటుంబాల బాధ్యులు సకాలంలో హాజరు రాగలరు. ఈ కార్యక్రమానికి మన జనగామ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, గ్రామాధ్యక్షులు, పట్టణాధ్యక్షులు,గ్రామశాఖ నాయకులు,మండల, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, Ex.ZPTC లు,Ex.ఎంపీపీలు,Ex. MPTC లు,Ex. కౌన్సిలర్స్,మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నాము..

## పాలనే లేదు..ప్రశ్నోత్తరాలు తప్ప

**BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు విమర్శ**



**చేర్యాల, జూన్ 14 (సిద్దిపేట పవర్)** కేటీఆర్ కి ACB నోటీసులు ఇవ్వడంపై గదరాజు చందు అసహనం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి నోటీసుల మీద ఉన్న శ్రద్ధ ప్రజల మీద లేదు అని ధ్వజమెత్తారు..ప్రభుత్వం ఎన్ని నోటీసులు ఇచ్చిన మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాము అని, ఇప్పటికీ అయిన ప్రజా పాలన అని చెప్పుకునే వీరు ప్రజలకు అనుగుణంగా పాలన చేయాలి అని గుర్తు చేశారు.. ఈ నోటీసుల సందర్భంగా కేటీఆర్ చేసిన సవాలు కి రేవంత్ రెడ్డి ఇప్పటికీ కూడా సమాధానం చెప్పలేదు అని, కేటీఆర్ తప్పు చేయలేదు కాబట్టి ఆయన చట్టాన్ని గౌరవించి విచారణ కి హాజరు అవుతానని చెప్పడం అందరూ గమనించగలరు అని చందు గుర్తు చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ అయిన కక్ష్య సాధింపు చర్యలు కాకుండా, రాష్ట అభివృద్ధి కోసం పని చేయాలి అని డా. గదరాజు చందు డిమాండ్ చేశారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం

- **మొత్తం (3897) కేసులు పరిష్కరం**
- **సీపీ అనురాధ**

**సిద్దిపేట అర్బన్:**

జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న ఐపిసి కేసులు (486), డ్రంక్ అండ్ డ్రైవ్, ఎం వీ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (3399), ఈపెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన, తదితర పెట్టి కేసులు (12) మొత్తం కేసులు (3897) పరిష్కరించబడ్డాయని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులను సిబ్బందిని కమిషనర్ అభినందించారు. త్వరలో కోర్టు సిబ్బందికి, ప్రతిరోజు మానిటర్ చేసిన ఎస్ఐ రాజేష్, త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు.



## అత్తుఇమామ్ అధైర్య పడకు....

**కష్టకాలంలో పార్టీలో ఉన్న వారికే నామినేటెడ్ పదవులు**

**పార్టీలో ఎవరు కష్ట పడుతున్నారో అన్ని వివరాలు తెప్పించుకుంటున్నాం**

**ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సిద్ధిపేట పవర్;** అత్తో ఇమామ్ అధైర్య పడకు నీకు నేను కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీని ఇచ్చినట్లు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కాంగ్రెస్ పార్టీ సిద్ధిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ ఎలా ఉన్నావు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి అని అందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలి అని అన్నారు. అందరి వివరాలు తెప్పించుకుంటున్నాము అని పార్టీని నమ్ముకుని ఉన్న వారికే మొదటి ప్రియారిటిగా పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారు అని అన్నారు.

